# ఒక వైద్యుడి సంపాదన

ఇతగాడు ఎయిడ్స్ పరీక్షలకు వచ్చే కొంతమందికి నెగిటివ్ ఉన్నప్పటికీ పోజిటివ్‌గా చెప్పి లక్షలాది రూపాయలు తీసుకొని మూడు నాలుగు నెలలు వైద్యం చేసి ఆ తదుపరి నెగిటివ్ రిజల్స్ వచ్చాయని సదరు వ్యక్తులను నమ్మించెడివాడు. ఈ విధమైన సంపాదనతో కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించి తన ముగ్గురి సంతానానికి మంచి విద్య చెప్పించాడు.

ఎయిడ్స్ వ్యాధి లేని వ్యక్తులను ఎయిడ్స్ వ్యాధి సోకిందని 'ధనం' అన్యయంగా సంపాదించడానికి లేని ఎయిడ్స్ వ్యాధి ఉందని నమ్మించాడో అదే ఎయిడ్స్ వ్యాధి అతగాడి ముగ్గురు సంతానానికి వచ్చి మరణించారు. మోసం ఎప్పుడూ మోసఫలితాలనే యిస్తుంది.

ఈ విషయంలో ఎవరికి మినహాయింపు ఉండదు. కాకపోతే కొంత కాలవ్యవధి పడుతుంది. 'ధర్మాన్ని' అధికమించి సంపాదించే ప్రతి ఒక్క పైసా చివరికి చెడు ఫలితాన్నే యిస్తుంది. తప్ప శుభ ఫలితాలు యివ్వదు. దీనిని గుర్తించని వ్యక్తులు మాత్రం అన్యాయపు మార్గంలో సంపాదన జీవనం చేస్తుంటారు. ఈ విధమైన పాపాలు ఏడు తరాలు ప్రవహిస్తాయి. ఈ తరహా జీవనంలో తాతగారు చేసిన పాపాలకు ఆయావంశాలలో పుట్టకతో బాధలు, కష్టాలు, రోగాలతో జననాలు కలుగుతాయి.

అత్నుఒక నీచ, పాప, అధర్మసంపాదన వ్యాపారి, కాని తన పాపాలు తనను వెంటాడకుండా ఉండాలని నిత్యం రోజుకి కనీసం రెండుసార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షణ, పూజలు. దౌర్భాగ్యం ఏమిటంటే తన పాపాలన్నీ ఈ దైవ సందర్శనతో పోతాయని అతగాడు భావించడం. ఇతగాడు చేసిన పాపాల ఫలితాలను అతి తీవ్రంగా అతగాడి మూడవ తరం నుండి ప్రారంభ అయ్యి ఏడు తరాల వారసులవరకు అతి ఘోరమైన శిక్షని అనుభగిస్తారనే దైవజ్ఞానం అతనికి కొరవడినది.

తన మాతృదేశం పేదరికంలో మ్రగ్గిపోతుందని, తన ఊరిలో లెప్రసి వ్యాధిగ్రస్తులున్నారనియూ, తను ఆ ఊరిని ఉద్ధరిస్తున్నాని మోసపు మాటలతో అధికమైన సొమ్ము సంపాదించి ఆ ఊరికి రూపాయికి పావలా ఖర్చుచేసి పెద్ద పెద్ద ఆస్తులను సమకూర్చుకొనే వాళ్ళని కొన్ని కొన్ని దేశాలలో మనం చూడగలుగుచున్నాము. ఈ విధమైన వైట్ కాలర్ నేరగాళ్ళు చట్టాలకు దొరకరు. కాని దై చట్టాన్ని మాత్రం తప్పించుకొలేరు. ఇలాంటి వారు సంపాదించే సొమ్ము గురించి ప్రజలకు తెలుసు. దాన్ని బట్టే అట్టి వ్యక్తులకు గౌరవం, విలువ యిస్తుంటారు. అతి పేదరికంలో పెరిగి ఉన్నత స్థితిని పొందిన వాళ్ళుల్లో కొంతమందికి ధనంపై కల్గిన మానసిక పిచ్చి కారణంగానే ఈ విధంగా ప్రవర్తిస్తుంటారు. కాని వీరు సంపాదించిన ఆస్తులేవీ యితని వారసులకు ఉపయోగపడవు.

అనైతిక, అధర్మ వ్యాపారాలు ద్వారా సంపాదించుకొన్న కొండంత ఆస్తులేవి ఎలుకంత ఉపకారము చేయవు.

జన్మనిచ్చిన తల్లి–తండ్రుల ముసలితనంలో వారి అవసరాలు చూడకుండా స్వార్ధంతో వ్యవహరించే సంతానం, తత్‌ఫలితాలను వారి సంతానం ద్వారానే పొందుతారు. అధర్మ చర్యలెప్పుడూ అధర్మ ఫలితాలనే కల్గిస్తాయి.

అవకాశం అధికారం కల్గియుండటం వలన మోసపురిత చర్యలతో పొందిన రాజ్యం చివరికి దుర్యోధనుని నాశనం చేసి నిరుపయోగం అయ్యినది. 'ధనం' అనేది ఒక శక్తి. ఇది పైకి కన్పించదు. తనని ఎలా సంపాదించాడో అనే విషయాన్ని ఆ ధనం గమనిస్తుంది. దానిని అనుసరించి తత్ ఫలితాలను అది యిస్తుంది. తరతరాలుకు ఉపయోగపడాలనే ఆశయంతో అధర్మంగా సంపాదించిన కోట్లాది రూపాయాల ఆస్తులు చివరికి ఎందుకూ పనికి రాకుండా పోతాయి. లంచాల రూపంలోనో అధర్మ పద్ధుతుల ద్వారానో సంపాదించే సంపాదనలు మంచి ఫలాలు యివ్వవు.

భర్త రెండు చేతులా సంపాదిస్తున్నాడు. తనకు కల్గిన నలుగురు సంతానంలో యిద్దరు అతి చిన్న పిల్లలుగా ఉండగా చిన్న చిన్న అనారోగ్యాలతో మరణించారు. ఆ తదుపరి మూడవ సంతానం బాబు కూడా మరణించాడు. అప్పుడు అర్ధం చేసుకొన్నది అతని భార్య ఆకస్మిక మరణాలకు కారణం భర్త పాపిష్టి సంపాదన అని, ఈ లోగ చివరి సంతానం పాపకి అనారోగ్యం, హాస్పటల్‌కి తీసుకెళ్ళిన ఆ యిల్లాలు తక్షణం తన మెడలో ఉన్న తన తండ్రి కష్టార్జితంతో చేయించిన పుస్తెల తాడుని అమ్మివేసి ఆడబ్బుతో పాపకి వైద్యం చేయించగా పాప ప్రాణాలు దక్కాయి. అటు నుండి అనగా ఆ హాస్పటల్ నుండి పాపని కట్టు బట్టలతో తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయి అతగాడికి విడాకులు యిచ్చేసింది. పాపిష్టి సంపాదన ఎంత భయంకరమో, ప్రమాదమో ఆ యిల్లాలు గ్రహించినది. యిక మరలా అతగాడి జీవితంలోకి తొంగి చూడలేదు. తన విద్యర్హతలతో ఉద్యోగం సంపాదించి పాపని పెంచి పోషించి విద్యావంతురాలని చేసి వివాహం చేసింది. కష్టార్జితపు సొమ్ముకి వెయ్యి ఏనుగుల బలం ఉంటుంది. అధర్మ సొమ్ముతో తాత్కాలిక ప్రయోజనమే కాని శాశ్వత లాభాలు ఉండవు.

హత్యలు చేయించి కుట్రలు పన్ని ఒక దేశంలో ఒక రాజకీయనాయకుడు రాజ్యాధికారాన్ని పొందాడు. చివరికి ఎన్నో కోట్లాది రూపాయల ఆస్తులను దేశదేశాలలో దాచుకొన్నాడు. కాని అతగాడిని, అతగాడి సంతానాన్ని ప్రత్యర్థులు హతమార్చారు.

'ధనం' అనేది ఒక అద్భుత శక్తి. దానిని పంచభూతాలు, భగవంతుడు మెచ్చే విధంగా 'ధర్మ' పద్ధతులలో సంపాదించాలేగాని మోసపు నవ్వు లేదా అంగు నటనలను ప్రదర్శిస్తూ అధర్మ పద్ధతులతో సంపాదిస్తే అతగాడి మూడవ తరం నుండి సదరు పాపాలకు శిక్ష అమలు అవుతుంది.

ఏది పాపం ఏది పుణ్యం అనే విచక్షనను కూడా కొందరు మరచిపోయి ప్రవర్తిస్తున్నారు. రాబోయే కాలంలో ఏర్పడే ఫలితాలను ఊహించడంలేదు. కపట నవ్వుతో ఎదుటి వారిని నమ్మించవచ్చు కాని భగవంతుడిని నమ్మించలేము. భగవంతుడు మనిషి